ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం। 17। అక్టోబరు। 2025 పేజీలు 5

2 **కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠం బీసీలకు ఇవ్వాలి**





"జిల్లాలోని బిఎల్ఓ లకు ఐడి కార్డ్ ల పంపిణీ పూర్తి చేశాం. నూతన ఎపిక్ కార్డులను పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేస్తున్నాం. ఫామ్ 6,7,8 ల డిస్పోజల్ జిల్లాలో 259 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయి. వాటిని పరిష్కరిస్తున్నాం.."

# బీఎల్ఓలకు ఐడీలు ఇచ్చాం : కలెక్టర్ 2



## మద్యం దుకాణాలకు 419 దరఖాస్తులు 3

## స్త్రీనిధి రుణ లక్ష్యం రూ. 90 కోట్లు 4



# కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠం బీసీలకు ఇవ్వాలి

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివరాములు డిమాండ్



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో ఉన్న బీసీ కుల బాంధవులకే కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ కుల బాంధవులు కోరుకుంటున్నారు. అందుకు నిదర్శనంగా బీసీ కామారెడ్డి లో 42% డిక్లరేషన్ రాహుల్ గాంధీ మరియు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కామారెడ్డి లో ప్రకటించినారు. దానిని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను బీసీలకు ఇచ్చి న్యాయం చేస్తారని బీసీనాయకులు డిమాండ్ చేస్తున్నారు. బీసీ నాయకులుమాట్లాడుతూ బిసి కుల బాంధవులకు ఆంగ్లేయుల పాలన నుండి ఇప్పటివరకు బీసీలకు అన్యాయమే జరుగుతుందన్నారు. బీసీలు కులాలు వేరైనా వారి రక్తము ఒకటే కాబట్టి బీసీ కులాల పట్ల అభిమానం చూపుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా కామారెడ్డి జిల్లాకు న్యాయం జరుగుతుందని మేము బీసీ కులాల తరఫునకోరుకుంటున్నాం. కామారెడ్డి జిల్లాకు పిసిసి అధ్యక్షులు మరియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు మమ్మద్ అలీ షబ్బీర్ చొరవ తీసుకొని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు బీసీలకే పట్టణ స్థానికులకే అవకాశం కల్పించాలని బీసీ కులాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## డిసిసి రేసులో గోత్రాల శివ శంకర్

బిక్నూరు అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)



బిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన ఎంబిసి రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ గోత్రాల శివశంకర్ మరియు ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల జిల్లా రాష్ట్రస్థాయిలో తన సేవలను అందించాడు. ఏపీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా సేవలందించడు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అనేక సేవలను అందించాడు. స్థానికంగా పార్టీ బలోపేతానికి కృషి చేశాడు. బీసీ సామాజిక వర్గానికి చెందిన సామాజిక వైద్య కార్మిక ఉద్యోగ తెలంగాణ ఉద్యమంపై పోరాడిన వ్యక్తి ప్రస్తుతం జరగబోయే కామారెడ్డిజిల్లా డిసిసి అధ్యక్ష పదవికిఎమ్మెల్యేల, మంత్రుల మద్దతు కూడబెట్టుకుంటూ డిసిసి అధ్యక్ష పదవి తనకు ఇవ్వాలని సిఫారసు చేశాడు.

## సన్మానం



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 16. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లాలో కేంద్రంలో జిల్లా ఆప్తాల్మిక్ అధికారిగా 39 సంవత్సరాలు సేవలు అందించి, పదవీ విరమణ పొందిన సనబోయిన లింబాద్రి ని గురువారం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 39 సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారిగా ఎంతో మంది పేదలకు కంటికి సంబంధించిన చికిత్సలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో తక్కువ ఫీజుతో పేదవారికి కంటి పరీక్షలు, ఆపరేషన్లను నిర్వహించి ఆదర్శంగా సనబోయిన లింభాద్రి నిలవడం జరిగిందని,భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను పేద ప్రజల కోసం నిర్వహించాలని,వీరి సహకారంతో భవిష్యత్తులో కంటి పరీక్షల శిబిరాలను,ఉచిత ఆపరేషన్లను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ

రామారెడ్డి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం మండలంలోని ఉపాధి హామీ పనులకు సంబంధించిన నాలుగో విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక జరుగుతుందని ఎంపీడీవో నాగేశ్వర్ తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి హత్య

గాంధారి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రం నుండి చద్మల్ గ్రామానికి వెళ్లే రహదారి శివారులో గురువారం ఉదయం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం కనపడటంతో స్థానికుల్లో కలకలం రేగింది. రహదారి పక్కన గల గుంతలో పాక్షికంగా కాలిపోయిన శవం కనిపించడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. ప్రాథమిక విచారణలో తెలియనివారు ఆ వ్యక్తిని హత్య చేసి, అనంతరం పెట్రోల్ పోసి కాల్చివేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉండి, ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు. ఆయన నీలి జీన్స్ ప్యాంటు, తెల్లని బనియన్, నలుపు గీతలు ఉన్న తెల్ల చొక్కా ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.శవాన్ని ఎవరైనా గుర్తుపట్టిన లేదా వారి పరిధిలో ఎవరైనా మిస్సయ్యారని తెలిసిన వారు ఈ కింది ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎస్ఐ ఆంజనేయులు 8712686165 సీఐ సదాశివనగర్ 8712686163 గాంధారి పోలీస్ స్టేషన్ 8712666228



## వృద్ధురాలికి దుప్పట్ల పంపిణీ



కామారెడ్డి రూరల్ అక్టోబర్ 16 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన ముత్తవ్వ కు ఆర్.ఎం.పి డాక్టర్ అయినటువంటి కందుకూరి భూషణ్ దుప్పట్ల పంపిణీ చేశారు ముత్తవ్వకు భర్త కొడుకు ఎవరూ లేనందున అనాథ వృద్ధురాలికి దుప్పట్లు మందులు వృద్ధురాలికి అందజేశారు

## నూతన ఎస్సై కి సన్మానం

రామారెడ్డి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి పోలిస్టేషన్ కీ నూతనంగ సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎస్సై రాజశేఖర్ కు శాలువాతో సత్కరించి మర్యాద పూర్వకంగా కలిసి న బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు పాల మల్లేష్,మాజీ వార్డు సభ్యులు రాజయ్య కె. భీరయి,రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మలిదశ ఉద్యమ కారులు జీర్ల ఎల్లయ్య మాజీ రైతు బంధు సభ్యులు మస్కట్ నారాయణ,జీర్ల మల్లయ్య, కట్ట లింగం, తదితరులు కలిశారు. అనంతరం ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామ ములో అందరు కలిసిమెలిసి ఉండాలని, శాంతిభద్రతలకు అందరు సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, అనేలైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని ఎవ్వరైనా అనుమాస్పదంగా ఊర్లలోకి వస్తే మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు.




# బీఎల్ఓలకు ఐడీ కార్డులు ఇచ్చాం

**- ఎలక్షన్ సిఇఓ సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారుల**

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 16. (ప్రజాజ్యోతి)
గురువారం హైదరాబాద్ నుండి సిఇఓ తెలంగాణ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, బిఎల్ఓ లకు గుర్తింపు కార్డుల పంపిణీ, నూతన ఓటర్లకు ఎపిక్ కార్డ్ ల పంపిణీ, 100 సంవత్సరాల పై బడిన ఓటర్ల పరిశీలన చెయ్యాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలోనీ బిఎల్ఓ లకు ఐడి కార్డ్ ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, నూతన ఎపిక్ కార్డులను పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, ఫామ్ 6,7,8 ల డిస్పోజల్ జిల్లాలో 259 మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరిస్తున్నామని, 100 సంవత్సరంపైబడి 106 మంది జిల్లాలో ఉన్నారని, వారిలో చనిపోయిన వారి గుర్తింపు మరియు మిగతా వారి వయస్సు ధృవీకరణను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, డిఆర్ఓ మధు మోహన్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మద్యం దుకాణాలకు 419 దరఖాస్తులు



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 16. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15 వైన్ షాప్లకు గాను 104దరఖాస్తులు . దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం 8 వైన్ షాప్లకు 77దరఖాస్తులు ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 75దరఖాస్తులు . బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 84దరఖాస్తులు. బిచ్కుంద స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 79దరఖాస్తులు వచ్చాయి. నేటి వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 419దరఖాస్తులు వచ్చాయి.

## ఏఐసీసీ కార్యదర్శిని కలిసిన నాయకులు



రామారెడ్డి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్ష ఎంపిక సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి జిల్లా అబ్జర్వర్ రాజ్ పాల్ సింగ్ కరోల నిమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఏఐసిసి అబ్జర్వర్ మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తకు సముచిత న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో అందరి అభిప్రాయ సేకరణ తీసుకొని అన్ని వర్గాల సూచనల మేరకు అభ్యర్థి ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి సదాశివ నగర్ మాజీ ఎంపీపీ కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు,మాజీ ఎంపిటిసి షీలా సాగర్, మాజీ ఎంపిటిసి తాటి మెడికల్ రాజు,మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి నాయక్,మాజీ వార్డు సభ్యులు అంబాయి ప్రసాద్,వడ్ల లక్ష్మీరాజం, బెస్త రాములు,నర్సారెడ్డి, రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన డిపిఆర్ఓ గా బి. తిరుమల

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 16. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా నూతన డిపిఆర్ఓగా నియామకమైన బి.తిరుమల గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను కలిసి పూల బోకేను అందజేసి డిపిఆర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందజేయడంలో వివిధ ప్రచార మాధ్యమాలతో సమన్వయం చేస్తూ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.
అదిలాబాద్ జిల్లా డిపిఆర్ఓగా విధులు నిర్వహిస్తూ కామారెడ్డి జిల్లా డిపిఆర్ఓ గా ఆమె బదిలీపై వచ్చారు.





## వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని బాన్సువాడ ఏరియా ఆస్పత్రిలో కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆస్పత్రిలోని సానిటేషన్, పేషెంట్ కేర్ , సెక్యూరిటీ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు గురువారం ఆస్పత్రి ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. నాలుగు నెలలుగా వేతనాలు బకాయి చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
దసరా, దీపావళి పండగల వేళ కుటుంబాలను పోషించడం కూడా కష్టంగా మారిందని, అప్పులు చేసి రోజువారీ ఖర్చులు వెళ్లదీసుకుంటున్నామని వారు తెలిపారు. మాకు వేతనాలు ఇవ్వకపోతే విధులు ఎలా నిర్వహించగలమని కార్మికులు ప్రశ్నించారు. ప్రభుత్వం, కాంట్రాక్ట్ ఏజెన్సీ తక్షణమే బకాయిలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.



## ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఎల్లారెడ్డి, అక్టోబర్– 16 ( ప్రజా జ్యోతి):
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఈనెల 24న శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని %– % చింతల పోచమ్మ ప్రతిష్టాపన కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఎల్లారెడ్డి గౌడ సంఘం కులస్తులు గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి మొదటి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపనతో పాటు బ్రాహ్మణ పురోహితులతో పూజా కార్యక్రమాలు, ఎల్లమ్మ తల్లి బోనాలు, పోతరాజుల విన్యాసాలు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గౌడ సంఘం కులస్తుల ఆహ్వానం మేరకు ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, బాలకిషన్ బాలకిషన్, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, శ్యామ్ గౌడ్, కిషన్ గౌడ్, నారా గౌడ్, సిద్ధా గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌పీఏ రుణాల వసూళ్లు

గాంధారి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలం చద్మాల్ క్లస్టర్ పరిధిలోని నేరల్ తాండ, చద్మాల్ గ్రామ స్వయం సహాయక సంఘాలకు మంజూరైన బ్యాంకు రుణాలు ఎన్‌పీఏ కిందకి వెళ్లడంతో, ఐకేపీ బృందం రుణ వసూళ్ల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీలు, వివోఏ సిబ్బంది సభ్యురాళ్ల ఇళ్లకు వెళ్లి రుణ వసూళ్ల చర్యలు చేపట్టారు. రుణాలను సమయానికి చెల్లించడం వల్ల సంఘాలకు మరిన్ని బ్యాంకు రుణాలు పొందే అవకాశం, ఆర్థిక స్థిరత్వం మరియు స్వయం ఆధారిత అభివృద్ధి సాధ్యమవుతుందని ఏపీఎం ప్రసన్నకుమార్ తెలిపారు. సభ్యురాలు మాట్లాడుతూ ు "మా పంటలు తాజాగా చేతికి వస్తున్నాయి. పంటలు అమ్మిన వెంటనే నెలలోపు రుణాలను పూర్తిగా చెల్లిస్తాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, ఐకేపీ బృందం సభ్యులు పాల్గొన్నారు.




## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

రామారెడ్డి అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి.రాజశేఖర్ ను కాంగ్రెస్ నాయకులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గీ రెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు రగోతం రెడ్డి, బండి రవి, కాసిం, నిశాంత్ తదితరులు ఉన్నారు.

## బీసీ బంద్ కు తరలిరండి

గాంధారి, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 18న నిర్వహించనున్న బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని గాంధారి మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు చేపట్టనున్న బంద్‌లో అన్ని బీసీ కుల సంఘాలు పెద్దఎత్తున పాల్గొని బీసీల హక్కులు సాధించుకోవాలని కోరారు. అలాగే మండలంలోని వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు, పట్టణ బీసీ సంఘం అధ్యక్షుడు తూర్పు సందీప్, ఉపాధ్యక్షులు సామల రాజు, కార్యదర్శులు పత్తి రవి, మోతి లాల్, నవీన్, శివకుమార్, సత్యం, అలాగే బీసీ యువజన సంఘం సభ్యులు నితిన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరి ఆయిల్ పరిశ్రమ పై వివాదాలు లేవు

**ఆయిల్ పరిశ్రమ యజమాని సురేష్**

**కార్మికుల పూర్తి వివరాలను వెల్లడి**

**కార్మికులకు భద్రత**

**ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామన్నారు**

భిక్కనూరు అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి )
భిక్కనూరు మండలంలోని జంగంపల్లి శివారులలో గల 886 సర్వేలో ఉన్న మహేశ్వరి ఆయిల్ పరిశ్రమ ను గురించిన పూర్తి వివరాలు వెల్లడించడం లేదని మేనేజర్ సురేష్ పై ప్రచురితమైన వార్త కథనాల పట్ల స్పందించిన మేనేజర్ సురేష్ పరిశ్రమకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాడు. అదేవిధంగా కార్మికులకు ఇన్సూరెన్స్, భద్రతా కార్డులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. స్థానికుల పట్ల తమకు ఎటువంటి వివక్ష లేదని, వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని, స్థానికులు ఉద్యోగాల కొరకు తమను సంప్రదించాలని తెలిపారు.పాత్రికేయుల సమక్షంలో పరిశ్రమ మొత్తాన్ని చూపించడం జరిగింది. పరిశ్రమ నుండి వెలబడుతున్న పదార్థాల వలన,వాయు కాలుష్యం లాంటి ఏమి సంభవించవని,ఎటువంటి హాని జరగదు అని స్థానికులు ఆందోళన చెందవద్దని పత్రిక ముఖంగా తెలియజేశారు. స్థానికులకు మరియు పాత్రికేయులకు పూర్తి సహకరించిన అంకుతి సురేష్ కుమార్ మేనేజర్ "ప్రజాజ్యోతి కి" ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# స్త్రీనిధి రుణ లక్ష్యం రూ.90 కోట్లు

**రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్**



నాగిరెడ్డిపేట్,అక్టోబర్16(ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లాలో స్త్రీనిధి ద్వారా 90 కోట్ల రూపాయల రుణాలను అందించడమే లక్ష్యంగా ఉందని స్త్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్ కుమార్ తెలిపారు.గురువారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సంఘ సహాయకుల సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు స్త్రీనిధి ద్వారా 4845 మహిళలకు రూ.50 కోట్లు అందజేశామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నాగిరెడ్డిపేట మండలంలో 2 కోట్ల 11 లక్షల రుణాల అందించడమే లక్ష్యంగా ఉందని గురువారం నాటికీ 56 మంది లబ్దిదారులకు రూ.56 లక్షల రుణాలు అందజేసినట్టు ఆయన తెలిపారు. కాగా నాగిరెడ్డిపేట్ మండలంలో 739 మంది మహిళల నుంచి స్త్రీ నిధి కింద కోటి 35 లక్షల రూపాయల బకాయిలు ఉన్నాయని అందులో 20 శాతం బకాయిలు వసూలు చేసినట్లు తెలిపారు.పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా బలపడాలన్న లక్ష్యంతో రుణాలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. రుణాలను తిరిగి సకాలంలో చెల్లించే విధంగా సహకరించాలని కోరారు. జిల్లాలో రూ.24 కోట్ల మేర బకాయిలు ఉన్నాయని వెల్లడించారు.వాటి వసూళ్లకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు.మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా స్త్రీనిధి రుణాలు ఎంతో సహాయ సహకారాలను అందిస్తున్నాయని స్త్రీనిధి రుణాలను మహిళా సంఘాలు గ్రామాలలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.స్త్రీనిధి ద్వారా రుణాలు పొందిన ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులు 11శాతం (నూటికి 90 పైసల) వడ్డీతో సులభ వాయిదాల ప్రకారం తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ,ప్రతి నెలనెల సక్రమంగా డబ్బులను బ్యాంకులలో,లేదా మన స్త్రీనిధి యాప్ ద్వారా కానీ ఫోన్ పే ద్వారా సులభంగా చెల్లించుకోవచ్చన్నారు. బ్యాంకులో సక్రమంగా రుణాలు రీ షెడ్యూల్ అయితేనే ఆ సంఘానికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు బెస్త శాంత ఏపీఎం రాంనారాయణ గౌడ్,సీసీలు దత్తు,నజీర్,రషీద్,నారాయణ,రవి పాల్గొన్నారు.



# దొంగతనం సొత్తు రికవరీ

మాచారెడ్డి అక్టోబర్ 16.(ప్రజా జ్యోతి)
మాచారెడ్డి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆమ లక్ష్మీనారాయణ ఇంట్లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు 02/06/25 న రాత్రి ఇంట్లో చొరబడి గుర్తుతెలియని వ్యక్తులు ఐదు మాసాల బంగారు ఉంగరం, మూడు మాసాల వెండి గొలుసు దొంగిలించడం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు కేసులు చేదించి దొంగిలించిన వారు 1) రాయన్న పట్ల రాజు (21) కొత్తపల్లి గ్రామం,2) మేకల మదన్ (36) మాచారెడ్డి లను పట్టుకొని వీరి వద్దనుండి దొంగిలించిన సొత్తులు రికవరీ చేసి నిందితులను కోర్టులో హాజరు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# దీపావళి సీజన్ .. ఆన్లైన్ మోసాల జాగ్రత్త



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 16 (ప్రజా జ్యోతి)
దీపావళి కొలుగోలు ఉత్సాహాన్ని ఉపయోగించుకుంటూ సైబర్ మోసగాళ్లు నకిలీ వెబ్సైట్లు ఫిషింగ్ లింకులు ఆకర్షణీయమైన ప్రకటనల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారు. ఆకర్షణీయమైన తగ్గింపులు లేదా బహుమతుల పేరుతో లింకులు పంపించి బ్యాంకు వివరాలు దొంగిలించడం లేదా మాల్వేర్ యాప్ లు ఇన్స్టాల్ చేయించి నీ డబ్బులను దొంగిలిస్తారు.
హెచ్చరిక: అక్టోబర్ 1 నుండి నేటి వరకు ఈ పండుగ కాలంలో 390 మంది బాధితులు నకిలీ ప్రకటనలు యూ ఆర్ ఎల్ ల ద్వారా ఆకర్షితులై 8.5 లక్షలు కోల్పోయారు.

**మోసగాళ్ల విధానం**

నకిలీ ఈ కామర్స్ వెబ్సైట్లు ప్రకటనలు సృష్టించడం. వాట్సాప్ ఎస్ఎంఎస్ టెలిగ్రామ్ ద్వారా ఫిషింగ్ లింకులు ఏపీకే ఫైలు పంపడం. యాప్ ఇన్స్టాల్ చేసిన వెంటనే బ్యాంకు వివరాలు ఓటిపి లు దొంగిలించడం. గూగుల్లో తప్పుడు కస్టమర్ కేర్ నంబర్ పెట్టి ప్రజలను మోసం చేయడం.

**ప్రజలకు సూచన**

ధ్రువీకరించిన వెబ్సైట్లు అధికారుల యాప్ ల ద్వారానే కొనుగోలు చేయండి. తెలియని లింకులు లేదా ఏపీకే ఫైలు క్లిక్ చేయవద్దు. అధికార వెబ్సైట్లలోని కస్టమర్ కేర్ నంబర్లను మాత్రమే ఉపయోగించండి. ముందస్తు చెల్లింపులు చేయవద్దు క్యాష్ అండ్ డెలివరీ కి ప్రాధాన్యత ఇవ్వండి. సైబర్ మోసాలపై వెంటనే 19 30 నెంబర్ కు కాల్ చేయండి. (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు డాట్ సి వై డి ఆర్ సి ఐ హెచ్ ఓ వి ఐ ఎన్) %షషష.ఎఎవతీఎఅష్ట్రవ-స్త్రశీజఱఅ% లో ఫిర్యాదు చేయండి. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో. శిఖా గోయల్ ఐపీఎస్ డైరెక్టర్ టి జి సి ఎస్ బి ఒక పత్రిక ప్రకటన ద్వారా పండగల రూపంలో సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించిన ఎంఈఓ

భిక్కనూరు అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలోని భాగిర్తిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మాధ్యమిక ప్రాథమిక పాఠశాలలను గురువారం మండల విద్యాధికారి రాజగంగారెడ్డి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ గురువారం ఉదయం ప్రార్థన సమయం లో పాఠశాలను ఆకస్మిక తనిఖీ జరిగింది. తదుపరి సిలబస్ రివ్యూ, ఎఫ్ఎ 1%ు% 2పరీక్ష జవాబు పత్రాల పరిశీలన, మార్కుల ఎంట్రీ, నాలుగైదు తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యా బోధన చేయాలని, వారికి సరళమైన పద్ధతిలో పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఎస్సే పరీక్షలు 24/ 10/ 25 ప్రారంభం అవుతున్నాయి కాబట్టి,విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులు చేసి ఉత్తమ ఫలితాల దిశగా విద్యార్థుల పై దృష్టి సారించాలని సూచించారు.





## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎసిపి రాజ వెంకట్ రెడ్డి

నిజాంబాద్ రూరల్: అక్టోబర్, 15 (ప్రజా జ్యోతి)
క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఎసిపి రాజ వెంకటరెడ్డి. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ రూరల్ డిచ్పల్లి పోలీసుల ఆధ్వర్యంలో సీఎం సి గ్రౌండ్లో క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించిన ఏసిపి రాజా వెంకట్ రెడ్డి ఈ టోర్నమెంట్లో డిచ్పల్లి మండలంలోని 16 క్రికెట్ టీంలు రావడం జరిగిందని ఎస్సై షరీఫ్ తెలిపారు. ఏసిపి క్రికెట్ జట్టు సభ్యులను పరిచయం చేసుకుని సీఎంస్ గ్రౌండ్లో క్రికెట్ ఆటను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నివారణ సైబర్ నేరాల నియంత్రణ లకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ టోర్నమెంట్ ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిపి రాజ వెంకట్ రెడ్డి ,డిచ్పల్లి సిఐ కె వినోద్, ఎస్ఐ షరీఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకా వేయించాలి



మాక్లూర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)
పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని పశువైద్యాధికారిని ఉమామ సాహెర్ అన్నారు. మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పశు వైద్యాధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ దేశ్ పాండే మాట్లాడుతూ.. యజమానులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ప్రతి సంవత్సరం 2సార్లు గాలికుంటు నివారణ టీకాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, గోపాల మిత్రులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి జీవిత బీమా తప్పనిసరి

### ఎస్బిఐ డివిజనల్ మేనేజర్ పడమటి నరేష్



ఎడపల్లి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)
ఎడపల్లి గ్రామానికి చెందిన కంజెర్ సంతోష్ కుమార్ గుండె పోటుతో గత కొన్ని నెలల క్రితం మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులకు ఎస్బిఐ జీవిత బీమా తరపున గురువారం బీమా చెక్కును అందజేశారు. కంజెర్ సంతోష్ కుమార్ 2024 జూన్ నెలలో ఎస్బిఐ జీవిత బీమాలో పవన్ దల్లాస్ సహాయంతో ఒక పాలసీ తీసుకోవడం జరిగింది. పాలసీ కట్టిన 6 నెలల వ్యవధిలోనే గుండె పోటుతో చనిపోవడంతో నామినీ అయిన సంతోష్ మాతృమూర్తి శకుంతలకు ఎస్బిఐ జీవిత బీమా వారు 8 లక్షల 90 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ ఈ రోజుల్లో నిత్యవసరాలతో పాటు జీవిత బీమా ప్రతి ఒకరికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ పడమటి నరేష్, టెరిటరీ మేనేజర్ గుబిలి నవీన్, ఫైనాన్సియల్ అడ్వైజర్ పవన్ దల్లాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధి రహిత జిల్లాగా మారుస్తాం

### జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి



ఎడపల్లి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)
ఎడపల్లి మండలంలో జరుగుతున్న ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి పరిశీలించారు. జిల్లాలోని అన్ని మండలల్లో పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని రెండు లక్షల ఇరవై వేల పశువులకు టీకాలు వేస్తున్నామని తెలిపారు.రైతులు తమ పశువులకు టీకాలు వేయించి వ్యాధి నుండి కాపాడాలని కోరారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమం లో భాగంగా జిల్లా ను గాలి కుంటు వ్యాధి రహిత జిల్లాగా మారుస్తామని తెలిపారు.నేటి కార్యక్రమంలో ఏడ్పల్లి గ్రామంలో 382 పశువులకు టీకాలు వేశామని తెలిపారు.



## చెరువుకు పడ్డ బుంగను పూడ్చాలి

ఎడపల్లి అక్టోబర్16 (ప్రజాజ్యోతి)
ఎడపల్లి మండలం అంబం(వై) గ్రామ శివారు ప్రాంతంలో గల కొత్తచెరువు కట్టకు (గండి) బుంగ పడడంతో చెరువులో నీరు వృధాగా పోతుందని గ్రామ రైతులు వాపోతున్నారు. చెరువు నుండి వృధాగా వెళుతున్న నీటిని గురువారం గ్రామ రైతులు పరిశీలించారు. వృధాగా వెళుతున్న చెరువు నీటిని అరికట్టేందుకు వెంటనే ఇరిగేషన్ అధికారులు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు. ఇరిగేషన్ అధికారులు చొరవ చూపకపోతే చెరువు మొత్తం ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ గ్రామ చెరువు నిండుగా ఉంటే యాసంగి సాగు సులభతరం అవుతుందని, చెరువు ఖాళీ అయితే పంట సాగు కష్టతరమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

## ఆరోగ్యం పై అవగాహన

.. సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి,
ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్, 16
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాలలో గురువారం ఏఎన్ఎం శారదా ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులతో కలిసి విద్యార్థుల ఆరోగ్యం పైన పలు సూచనలు చేస్తూ ముందస్తు జాగ్రత్తలను వివరిస్తూ రానున్న రోజులలో సీజనల్ వ్యాధులు బారిన పడకుండా హెల్త్ కిట్లు, క్యాల్షియం,మందులను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు సంబంధించిన శారీరక పరీక్షలను నిర్వహించారు. అనంతరం మందులు పంపించేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద,,భానుప్రియ ఆశ వర్కర్ జ్యోతి, ప్రియాంక,హాస్టల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సిపిఆర్ తో కాపాడవచ్చు

### డాక్టర్ విజయభాస్కర్

ఎడపల్లి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి)
గుండెపోటుకు గురైన వ్యక్తికి సరైన సమయంలో ప్రథమ చికిత్స నిర్వహించి ఆ వ్యక్తి యొక్క ప్రాణాలను కాపాడవచ్చని డాక్టర్ విజయభాస్కర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పరిధిలో ఉన్న బోధన్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థినులకు గురువారం జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుండె జబ్బులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తూ గుండెపోటుకు గురైన వ్యక్తికి ఏ విధమైన ప్రథమ చికిత్స అందించాలనేది ప్రయోగాత్మకంగా విద్యార్థినిలచే చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ బృందం, పాఠశాల కళాశాల ప్రధానోపాధ్యాయులు గంగా శంకర్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

